క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

పర్చూరు (చినగంజాం): వైఎస్సార్ సీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు పర్చూరు పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆపార్టీ కార్యాలయ బాధ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ సమన్వయకర్త ఆధ్వర్యంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారన్నారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్‌లు, మండల జేసీఎస్ కన్వీనర్‌లు, గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

డిజిటల్ లైబ్రరీ ప్రారంభోత్సవం నేడు



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న డిజిటల్ లైబ్రరీ భవనం

మేదరమెట్ల: కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ మంగళవారం సాయింత్రం ఐదు గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుందని లైబ్రరీ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

చిల్లచెట్ల తొలగింపు



పర్చూరు (చినగంజాం): జాగర్లమూడి పర్చూరు రోడ్డులో చిల్లచెట్లు కారణంగా వాహనదారులు పడుతున్న ఇబ్బందులను చూసి చలించిన దాత జాగర్లమూడి వెంకటస్వామి ముందుకొచ్చారు. జాగర్లమూడి పర్చూరు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు విపరీతంగా పెరగడంతో వాహనాలకు మార్గం అసౌకర్యంగా మారింది. ఫలితంగా వాహనదారులు ఈ మార్గం గుండా ప్రయాణం చేయాలంటే జంకుతున్నారు. ఇటీవల వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో ఇరువురు చనిపోయారు. దాంతో దాత వెంకటస్వామి తన సొంత నిధులు రూ. 40 వేలు వెచ్చించి చిల్ల చెట్లను తొలగించాడు. దీంతో వాహనదారులతో పాటు స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు.

ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం



పర్చూరు (చినగంజాం): మండల కేంద్రం పర్చూరు వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా గ్రామానికి చెందిన రావువారి వెంకట శివప్రసాద్ నియమితులైనారు. ఈమేరకు దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ నుంచి ఉత్తర్వులు అందుకున్నారు. సోమవారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ చైర్మన్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కమిటీ సభ్యులుగా కొమ్మాలపాటి శివయ్య, అద్దంకి బాబు, తలపల రమణమ్మ, పెంట్యాల లక్ష్మీ, దేవరకొండ రాణిలు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో పర్చూరు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ, మండల కన్వీనర్ కఠారి అప్పారావు, ఒగ్గిశెట్టి గోవిందరాజులు, ఒగ్గిశెట్టి ప్రసాద్, గాజుల రమేష్,లంకాశివ, కోట శ్రీనివాసరావు, యద్దనపూడి హరి ప్రసాద్, మల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య

- ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు ఉచితం
- విద్యాహక్కు చట్టం కింద ఒకటో తరగతిలో ప్రవేశాలు
- 2024–25 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల
- ఈనెల 14న ఆఖరు తేదీ
- పేద విద్యార్థులకు సువర్ణావకాశం



స్కూల్ విద్యార్థులు (ఫైల్)

వేటపాలెం: విద్యా విషయంలో ఎన్నో సంస్కరణలు, మార్పులు తీసుకువచ్చింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం, నాడు–నేడు ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దింది. పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఇందుకు విద్యా హక్కు చట్టాన్ని పక్కాగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. విద్యా సంవత్సరం ప్రారంభంలో నోటిఫికేషన్ విడుదల చేయడమే కాకుండా వచ్చే విద్యా సంవత్సరానికి ఇప్పుడే నోటిఫికేషన్ విడుదల చేసింది. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాల్సి ఉంటుంది. ఎంపికైన విద్యార్థులను తప్పకుండా ఆయా పాఠశాలల్లో చేర్చుకోవాలి. ఒక వేళ ప్రవేశాలను నిరాకరించిన యాజమాన్యాలపై విద్యాశాఖ చర్యలు తీసుకుంటుంది.

పక్కాగా అమలు చేయాలి..

ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఒకటో తరగతి నుంచి ఉచిత విద్యనందించేందుకు 2022–23 విద్యా సంవత్సరంలోనే ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆఏడాది చీరాల నియోజకవర్గంలో 134 మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారు. 2023–24లో చీరాల నియోజకవర్గ పరిధిలో 199 మంది సద్వినియోగించుకున్నారు. వీరిలో వేటపాలెం మండల పరిధిలో కేవలం 65 మంది వినియోగించుకోగా చీరాల నియోజకవర్గంలో 134 మంది సద్వినియోగించుకున్నారు. ఎంపికైన విద్యార్థులు మండలోని ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాల్లో ఒకటో తరగతిలో ప్రవేశం పొందారు. ప్రతి కూల పరిస్థితులు ఎదుర్కొంటున్న అనాథలు, హెచ్ఐవీ బాధితులు, విభిన్న ప్రతిభావంతులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, బైనార్టీ, ఓసీ వర్గాలకు విద్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం సీట్లు కేటయించారు. అధికారులు స్వీకరించిన దరఖాస్తులను ఎంపిక చేసిన సీట్లను కేటాయించారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను డీఈవోల ద్వారా ఆయా పాఠశాలలకు పంపించింది. అలాగే ఎంపికై న విద్యార్థుల తల్లిదండ్రులు, సంరక్షకులకు సెల్‌ఫోన్ల ద్వారా సమాచారం ఇచ్చి ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేసింది. విద్యా హక్కు చట్టం- 2009 ప్రకారం ఏటా ప్రైవేట్ పాఠశాల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఇవ్వాలని ఉన్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుతం ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో 25 శాతం సీట్లు ఇచ్చే అంశాన్ని సీరియస్‌గా తీసుకుని అమలు చేస్తున్నారు. cse.ap.govt.inలో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి.

షెడ్యూల్ ఇలా..

- ఈనెల 14వ తేదీ వరకు స్టూడెంట్ రిజిస్ట్రేషన్ విండో ఆన్ ది పోర్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోచ్చు.
- ఏప్రిల్ 1న లాటరీ ద్వారా మొదటి విడత జాబితా ప్రచురణ.
- ఏప్రిల్ 2 నుంచి 10వ తేదీ వరకు అయా పాఠశాల్లో స్టూడెంట్ అడ్మిషన్ల ధ్రువీకరణ.
- అదే నెల 16 నుంచి 23వ తేదీ వరకు ఆయా పాఠశాలల్లో స్టూడెంట్ అడ్మిషన్ల ధ్రువీకరణ

2024–25 విద్యా సంవత్సరానికి..

వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలకు ఈ విద్యా సంవత్సరంలోనే నోటిఫకేషన్ విడుదల చేసింది. ఐబీ, ఐసీఎస్ఈ, సీబీఎస్ఈ, స్టేట్ సిలబస్‌లు అమలవుతున్న ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఒకటో తరగతి విద్యార్థులకు కేటా యించాల్సి ఉంటుంది. గత నెల 23వ తేదీ నుంచి స్టూడెంట్ రిజిస్ట్రేషన్ విండో ఆన్ ది పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించింది.

సద్వినియోగం చేసుకోవాలి..

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయంపు ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుంది. పేద విద్యార్థులకు ఇది మంచి అవకాశం. సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే దరఖాస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది.

– పురుషోత్తం, ఎంఈవో, వేటపాలెం



జగనన్న పాలనలోనే గ్రామాల అభివృద్ధి



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎంపీపీ, నాయకులు

కారంచేడు: సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే గ్రామాలు సస్యశ్యామలంగా మారుతున్నాయని ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అన్నారు. సోమవారం మండలంలోని నాయుడువారిపాలెం గ్రామంలో రూ.1.80 కోట్ల నిధులతో గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల ఆయన ప్రారంభించి మాట్లాడారు. 2021 నుంచి 2024 వరకు రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు కార్యక్రమం ద్వారా విడుదల చేసిన రూ.10 లక్షలు, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ద్వారా విడుదలైన రూ.38 లక్షలు, మండల పరిషత్ (ఎంపీపీ) నిధుల నుంచి రూ.12 లక్షలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి రూ.76 లక్షలు, సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 11 లక్షలు, గ్రామంలోని దాతల సహకారం ద్వారా రూ.28.5 లక్షలు, దేవాదాయ శాఖ నుంచి రూ 50 వేలను వెచ్చించారన్నారు. అవసరమైన అన్ని అభివృద్ధి పనులు జరిపించిన గ్రామ సర్పంచ్ గుమ్మడి సీతామహాలక్ష్మి, గుమ్మడి రాంమ్మోహనరావులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండా చౌదరిబాబు, మండల కోఆప్షన్ మెంబర్ ముల్లా నూర్‌అహ్మద్, గోగినేని బుల్లెబ్బాయి, మాజీ వైస్ ఎంపీపీ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ పాపారావు, జేసీఎస్ మండల కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్, పీఆర్ జేఈ సీహెచ్ రామచంద్రుడు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్తులు, పెద్దలు, దాతలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ విజేత పొదిలి



గెలుపొందిన క్రీడాకారులతో నిర్వాహకులు

వేటపాలెం: జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రకాశం జిల్లా పొదిలికి చెందిన క్రీడాకారులు విజయం సాధించారు. స్థానిక బండ్ల బాపయ్య హిందు డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో బీబీహెచ్ షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈపోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. పోటీల్లో పొదిలికి చెందిన క్రీడాకారులు రెహమాన్, రమేష్ ప్రతిభ కనబరచి ప్రథమ స్థానంలో నిలిచి రూ. 10,116 నగదు బహుమతితో పాటు షీల్డ్ గెలుచుకున్నారు. ఒంగోలుకు చెందిన సందీప్, ఖాదర్ మస్తాన్ రెండో స్థానంలో నిలిచి రూ. 8,116 నగదు బహుమతి గెలుపొందారు. వేటపాలేనికి చెందిన పృథ్వీరాజ్, ప్రకాష్‌రాజ్ మూడో స్థానంలో నిలిచి రూ.6,116 నగదు బహుమతి గెలుపొందారు. చీరాలకు చెందిన కిరణ్, సందీప్ నాలుగో స్థానంలో నిలిచి రూ.4,116 నగదు బహుమతి గెలుపొందారు. బీబీహెచ్ టీం కృష్ణారెడ్డి, రాజు ఐదో స్థానంలో నిలిచి రూ. 2,116 గెలుపొందారు. చీరాలకు చెందిన రహీమ్, అంకాలు ఆరో స్థానంలో నిలిచి రూ. 1.516 నగదు గెలుపొందారు. ఈపోటీలకు బొడ్డు హేమచంద్రరావు, కంచర్ల సుబ్బనాగయ్య, బొచ్చు మణిదీప్, మానం బ్రహ్మరెడ్డి, మీసాల శ్రీనివాసరావు, శరత్, రాజేష్, వెంకట్రావులు అర్థిక సహకారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

పౌష్టికాహారంతో గర్భిణులకు మేలు



కారంచేడులో కిట్లు అందిస్తున్న సీడీపీఓ ఝాన్సీ



వీరన్నపాలెంలో పోషకాహారం అందజేస్తున్న సీడీపీవో సుభద్ర

కారంచేడు: ప్రభుత్వం అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవడం వలన గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఎంతో మేలు చేకూరుతుందని ఐసీడీఎస్ ఇంకొల్లు ప్రాజెక్టు సీడీపీఓ తిరుమలశెట్టి ఝాన్సీ అన్నారు. సోమవారం ఆమె మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల నిర్వహణ, చిన్నారుల హాజరు, వారికి అందిస్తున్న సేవలపై ఆమె ఆరా తీశారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంను క్రమం తప్పకుండా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం ఆమె పోషక పక్వాడా కార్యక్రమం ద్వారా గర్భిణులకు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కారంచేడు సూపర్‌వైజర్ హిమబిందు పాల్గొన్నారు.

పర్చూరు (చినగంజాం): రక్తహీనత లేకుండా ఉండేందుకు మంచి పోషకాహారం తీసుకోవాలని పర్చూరు సీడీపీఓ సుభద్ర తెలిపారు. సోమవారం పర్చూరు మండలం వీరన్నపాలెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం నందు గర్భవతులు, బాలింతలకు పోషకాహారం అందజేశారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉజ్వల, సుజాత, వెంకాయమ్మ, వెంకటేశ్వర్లు, బారతి, ఆయాలు పాల్గొన్నారు.

గ్రానైట్ ఫ్యాక్టరీల మూసివేత

మార్టూరు: మార్టూరు కేంద్రంగా నిర్వహిస్తున్న గ్రానైట్ ఫ్యాక్టరీలను సోమవారం నిర్వాహకులు మూసివేశారు. గ్రానైట్ పరిశ్రమల నిర్వహణ భారం ఎక్కువగా ఉన్నందున సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తున్నట్లు యాజమాన్యాలు తెలిపాయి.

గ్రానైట్ సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మస్తానయ్య

బల్లికురవ: గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పానెం చినహనిమిరెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అసోషియేషన్ మండల శాఖ అధ్యక్షుడు సీహెచ్ మస్తానయ్య అన్నారు. సోమవారం వేమవరం గ్రామ సమీపంలో గాయత్రి ఫ్యాక్టరీలో మండల గ్రానైట్ అసోషియేషన్ సమావేశం నిర్వహించారు. విద్యుత్ చార్జీల పెంపు, జగనన్న భూహక్కు భూసర్వేకు సర్వే రాళ్ల తయారు చేసిన పరిశ్రమలో నిల్వ ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. తక్షణమే సర్వేరాళ్లను తమనుంచి కొనుగోలు చేయాలని అసోషియేషన్ బాధ్యులు కోరారు. సమావేశంలో మల్లాయపాలెం సర్పంచ్ జూపల్లి రాఘవరావు, గోరంట్ల రవి, వీరాంజి, తదితరులు పాల్గొని మాట్లాడారు.

వైద్య శిబిరం విజయవంతం

చీరాల రూరల్: ఒంగోలు కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం దేశాయిపేటలోని కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈశిబిరంలో రోగులకు కంటి, బీపీ, గుండె, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో 300 మంది రోగులకు వైద్యసేవలు అందించారు. అధిక రోగ సమస్యలతో బాధపడుతున్న 80 మందికి రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. వారందరికి కిమ్స్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని ఆస్పత్రి ప్రతినిధి షేక్ రఫీ పేర్కొన్నారు. శిబిరంలో వైద్యుడు డాక్టర్ రామాంజనేయులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయ పునఃప్రతిష్ట



శంకుస్థాపన చేస్తున్న వేదపండితులు, గ్రామ పెద్దలు

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని దుద్దుకూరు గ్రామంలో వేంచేసియున్న చెన్నకేశవస్వామి ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా టీటీడీ వేదపండితులు, గ్రామ పూజారులు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవదాయ శాఖ ఆలయ పునఃనిర్మాణానికి రూ.90 లక్షలు అంచనాలు వేయగా ప్రభుత్వ నుంచి రూ.60 లక్షలు నిధులు, గ్రామస్తులు రూ.30 లక్షలు సేకరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీహెచ్ శ్రీనివాసరావు, సీహెచ్ మోహనరావు, ఆర్ తిరుపతిరాయుడు, సీహెచ్ మధుసూదనరావు, సీహెచ్ హనుమంతరావు, ఎం హనుమంతరావు, ఎం వెంకన్న, ఎం శ్రీనివాసరావు, ఎం బసవయ్య, బీ వెంకటరావు, జే మారుతి, ఎస్ పూర్ణచంద్రరావు, ఎస్ పున్నారావు, ఎస్ ఆంజనేయులు, మహిళలు పాల్గొన్నారు.

'సిద్ధం' విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నేతలు

బల్లికురవ: వైఎస్సార్ సీపీ ప్రతిష్టాత్మకంగా మేదరమెట్ల సమీపంలోని పీ. గుడిపాడు వద్ద నిర్వహించిన సిద్ధం సభ దేశ రాజకీయ చరిత్రలోనే మైలురాయని బల్లికురవ ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ సురేష్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ శ్రీనువలి అన్నారు. ఆదివారం సిద్ధం సభ విజయవంతంపై సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం విలేకరుల నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఇన్‌చార్జి డీ.బ్రహ్మరెడ్డి మాట్లాడుతూ సభ విజయవంతం కోసం నియోజకవర్గ సమన్వయకర్త పానెం చిన హనిమిరెడ్డి తీవ్రంగా కృషిచేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో అద్దంకిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తామన్నారు. సమావేశంలో వల్లాపల్లి సొసైటీ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసరెడ్డి , ముక్తేశ్వరం మాజీసర్పంచ్ కోణుదుల శంకర్‌రెడ్డి, స్థానిక నేతలు మద్దినేని అశోక్, షేక్ ఖాదర్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన



మాట్లాడుతున్న ఏవో కాశీవిశ్వనాథ్

వేటపాలెం: ఉద్యాన పంటల సాగుపై రైతులకు వ్యవసాయం శాఖ సిబ్బంది అవాహగాన కల్పించాలని ఏవో ఐ కాశీవిశ్వనాథ్ తెలిపారు. రామన్నపేట రైతు భరోసా కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు సమావేశం సోమవారం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ ఈ– క్రాప్ నమోదు వందశాతం పూర్తి చేయాలన్నారు. వేసవిలో నీటి లభ్యత గురించి చర్చించారు. పీఎం కిసాన్, రైతు భరోసాకు సంబంధించిన కొత్తవారు పేర్లు నమో దు చేసుకోవాలని సూచించారు. ఆక్వా సాగులో రొయ్యలకు వచ్చే వ్యాధుల నివారణ గురించి వివరించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ పవన్‌కుమార్, వీఏఏలు, వీహెచ్ఏలు పాల్గొన్నారు.

కేంద్ర పారా మిలిటరీ బలగాలతో కవాతు



పందిళ్లపల్లిలో కవాతు నిర్వహిస్తున్న పారా మిలిటరీ బలగాలు



అద్దంకి వీధుల్లో మార్చ్ నిర్వహిస్తున్న సీఐ, కేంద్ర బలగాలు

వేటపాలెం: మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో పారామిలటరీ ఫోర్సు సోమవారం రాత్రి కవాతు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో కవాతు నిర్వహించి ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా చీరాల రూరల్‌సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బాపట్ల జిల్లా పారా మిలటరీ బలగాలను కేటాయించారన్నారు. ఈ పారా మిలటరీ బలగాలతో సమస్యాత్మక గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా ఓటర్లలో ధైర్యం నిపండానికి కవాతు నిర్వహించామని చెప్పారు. అవాంచనీయ ఘటలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట ఎస్సై జీ సురేష్, సిబ్బంది ఉన్నారు.

అద్దంకి రూరల్: త్వరలో జరగబోయో ఎన్నికల దృష్ట్యా సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అద్దంకి వీధుల్లో కేంద్ర బలగాలతో అద్దంకి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మార్చ్ స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి భవాని సెంటర్ మీదుగా తిరిగి స్టేషన్‌కు చేరుకున్నారు. కార్యక్రమంలో సీఐ, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడి మృతికి నివాళి



బాబు బుడే (ఫైల్)

మార్టూరు: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వైఎస్సార్ సీపీ నాయకుడు సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మార్టూరుకు చెందిన వైఎస్సార్ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి గడ్డం మస్తాన్‌వలి తండ్రి గడ్డం బాబు బుడే (61) ఈనెల 2న నాగరాజుపల్లి వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బుడేను గుంటూరులో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందుకుంటున్నారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మరణించారు. బుడే మృతి పట్ల బాపట్ల ఎంపీ నందిగం సురేష్, గుంటూరు ఎమ్మెల్యే ముస్తఫా, పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త యడం బాలాజీ, ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, పార్టీ నాయకుడు రామనాథంబాబు నాయకులు సంతాపం ప్రకటించారు. మృతుడు బాబు బుడేకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

14న మున్సిపాలిటీ సాధారణ సమావేశం

అద్దంకి రూరల్: ఈనెల 14వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ హాలులో సాధారణ సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ సోమవారం తెలిపారు. సభ్యులందరూ హాజరు కావాలని కోరారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

పర్చూరు (చినగంజాం): మండలంలోని అన్నంబొట్లవారి పాలెం, ఉప్పుటూరు, అడుసుమల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రోటరీ క్లబ్ ప్రతినిధులు పరీక్షా సామగ్రిని అందజేశారు. సోమవారం ఆయా పాఠశాలల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు సామగ్రిని విద్యార్థులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన 10 వ తరగతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో బాగా రాణించాలని, మంచి విజయాలు సాధించాలని తద్వారా పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్థిక సహాయం అందజేసిన నర్రా వెంకటేశ్వరరావు, లక్ష్మీ దంపతులకు పాఠశాల యాజమాన్యాలు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యదర్శి పంబి సదానందరెడ్డి, కోశాధికారి కోమటి ఆంజనేయులు, పాఠశాల హెచ్ఎంలు ఎం వెంకటేశ్వర్లు, కే భారతి, జీ వసుంధరాదేవి, అధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



పరీక్ష సామగ్రి అందిస్తున్న రోటరీ ప్రతినిధులు

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 25431

చీరాల డివిజన్

90101 55593 (చీరాల)

Office mail : sakshiongads@gmail.com

यूनियन बैंक Union Bank of India

లక్ష్మీపురం బ్రాంచి

80 అడుగుల రోడ్డు, లక్ష్మీపురం, గుంటూరు. ఫోన్: 0863-2241835.

Email:ubin0540901@unionbankofindia.bank

ఇ–వేలం అమ్మకం ప్రకటన

[illegible] 2002 [illegible] 8(6) [illegible] 2002 [illegible] ఇ–వేలం ప్రకటన. [illegible] 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లక్ష్మీపురం బ్రాంచి, గుంటూరు [illegible] "ఎక్కడ ఏది ఉన్నదో అది", "ఏలా ఉన్నది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదికన [illegible] ది.31.12.2023 నాటికి బకాయి మొత్తము రూ.76,60,346.06 [illegible] ది.27-03-2024న [illegible]

రుణగ్రహీత(లు)/ సహ-రుణదారు(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు): [illegible] 1) [illegible] డో.నెం.5-92-8/11, [illegible] –522006, 2) [illegible] (హామీదారు), [illegible] 3) [illegible] (హామీదారు), [illegible] – 523190, 4) [illegible] (హామీదారు), [illegible] – 523112.

రిజర్వుధర మరియు [illegible]

ఈ–వేలం విధానంలో [illegible]

స్థిరాస్తి వివరములు :

ప్రకాశం జిల్లా, [illegible] సర్వే నెం.423 [illegible] 1068 [illegible] 887.04 [illegible] 1288 [illegible] 1–109 [illegible] 483 [illegible] (ది.16-07-2007 నాటి [illegible] నెం.2886/2007 ప్రకారం 611 [illegible]) : ఉత్తరం వైపు : [illegible] 108 [illegible]; దక్షిణం వైపు : [illegible] 108 [illegible]; తూర్పు వైపు : [illegible] 88-0 [illegible], పడమర వైపు : [illegible] 88-0 [illegible].

రిజర్వు ధర : రూ.41,94,000/-. ధరావత్తుసొమ్ము రూ.4,19,400/- బిడ్ పెంపుదల రూ.25,000/-

[illegible] www.unionbankofindia.co.in/https://www.ibapi.in [illegible]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) [illegible] 15 రోజుల [illegible]

ప్రదేశం : గుంటూరు, తేది : 11-03-2024   సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లక్ష్మీపురం బ్రాంచి, గుంటూరు.